మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

NAMASTE TELANGANA

శనివారం SATURDAY 24.2.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 260 ‖ వెల (Price) రూ.6.50

మాఘ పౌర్ణమి

శనివారం, సూర్యోదయం: 6-38, సూర్యాస్తమయం: 6-21. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు మాఘ మాసం తిథి: పౌర్ణమి సాయంత్రం 6-00 వరకు. నక్షత్రం: మఖ రాత్రి 10-20 వరకు. వర్జ్యం: ఉదయం 8-53 నుంచి ఉదయం 10-41 వరకు. రాహుకాలం: ఉదయం 9-34 నుంచి ఉదయం 11-01 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-39 నుంచి ఉదయం 7-25 వరకు. అమృతకాలం: రాత్రి 7-39 నుంచి రాత్రి 9-26 వరకు.



పిండాన్నీ వదలని ప్లాస్టిక్ భూతం!

గర్భిణుల్లో పెరుగుతున్న మైక్రోప్లాస్టిక్

› 5

• విధి వంచిత..





మారెడ్‌పల్లిలోని లాస్యనివాసంలో ఆమె మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్. చిత్రంలో పార్టీ నాయకులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, దానం నాగేందర్

## ఎమ్మెల్యే లాస్యనందిత దుర్మరణం



నుజ్జునుజ్జయిన వాహనం

- తెల్లవారుజామున ఓఆర్‌ఆర్‌పై ఘోర ప్రమాదం
- అల్పాహారం చేసేందుకు వెళ్తుండగా వెంటాడిన మృత్యువు
- అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ ప్రమాదానికి కారణం
- అధికారిక లాంఛనాలతో లాస్య అంత్యక్రియలు పూర్తి
- ఆమె అకాల మరణం తీవ్రంగా కలచివేసింది: కేసీఆర్
- సీఎం రేవంత్ సహా పలువురు ప్రముఖుల దిగ్భ్రాంతి
- ఏడాదికే తిరిగిరాని లోకాలకు తండ్రీ, కూతురు

సంగారెడ్డి, ఫిబ్రవరి 23(నమస్తే తెలంగాణ)/మాదాపూర్: కంటోన్మెంట్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే లాస్యనందిత (37) కారు ప్రమాదంలో దుర్మరణం చెందారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు రింగ్‌రోడ్డు సుల్తాన్‌పూర్ ఓఆర్‌ఆర్ వద్ద శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆమె అక్కడికక్కడే మృతిచెందారు. ఆమె ప్రయాణిస్తున్న మారుతి వాహనం (టీఎస్09 జీజీ టీ/ఆర్1955) సుల్తాన్‌పూర్ టోల్‌గేట్ దాటిన తర్వాత తెల్లవారుజామున 5.30 గంటల సమయంలో రోడ్డు › 3వ పేజీలో

*మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ (ఎంజీకేఎల్ఐ) పథకంలో భాగంగా గుడిపల్లి వద్ద నిర్మించిన రిజర్వాయర్ కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జలకళతో సందర్శకులను ఆకట్టుకున్నది. 2023 మార్చి 1వ తేదీన లిఫ్ట్‌లో మోటర్లు నడవడంతో నీటి పంపింగ్ కొనసాగింది. దీంతో 0.35 టీఎంసీల సామర్థ్యం ఉన్న గుడిపల్లి రిజర్వాయర్ నిండుకుండను తలపించింది. కాల్వలు నిండుగా పారడంతో యాసంగి సాగుకు ఢోకా లేకుండా రైతులు పంటలు పండించారు.*

*2023 డిసెంబర్ మొదటి వారం వరకు నీళ్లు పారినా తర్వాత జొన్నలబొగుడ నుంచి నీటి విడుదలను నిలిపి వేశారు. దీంతో రిజర్వాయర్‌లో నీటిమట్టం పడిపోయింది. నిరుడు నిండుకుండలా ఉన్న ప్రాజెక్టు నేడు బోసిపోయింది. అట్టడుగు స్థాయికి చేరడంతో బండరాళ్లు తేలి దర్శనమిస్తున్నాయి.*

నిరుడు



నేడు



# కాంగ్రెస్ తెచ్చిన కరువు

గోదావరిలో వేల క్యూసెక్కుల ప్రవాహం ఉన్నది.. ఎత్తిపోసే నాథుడు లేడు!

అన్నారంలో 2.5 టీసీఎంల నీళ్ల నిల్వ ఉండె.. ఉత్త పుణ్యానికి వదిలేశారు!

పంపుహౌజుల్లో మోటర్లు సిద్ధంగా ఉన్నాయి.. ఎత్తిపోసేందుకు కరెంటు లేదు!

తెలంగాణలో సాగరాలు ఎదురుచూస్తున్నాయి.. నీళ్లను నింపే దిక్కు లేదు!

వాగులు పారించక, చెరువులు నింపక..పొలాలు ఎండిపోతున్నాయి!

ఉన్న నీరు వట్టిపోవటంతో భూగర్భం 'బోరు'మంటున్నది!

కేసీఆర్ తప్పులెన్నటం కోసం కాళేశ్వరాన్ని కాంగ్రెస్ బలిపీఠంపై ఎక్కిస్తే.. ఆ పాపానికి నేడు రైతన్న బలవుతున్నాడు. కొన్ని నెలల కిందటి దాకా పచ్చని మాగాణంగా వెల్లివిరిసిన తెలంగాణ.. నేడు మళ్లీ ఎర్రగా ఎండిపోయి పడావు పడుతున్నది. పదేండ్ల కిందటి పాపపు కాలం మళ్లీ దాపురిస్తున్నది. 60 ఏండ్లు ఏడిపించిన కాటకం మళ్లీ కొత్త నాటకమై ఆడుతున్నది. కేసీఆర్‌ను విమర్శించేందుకు పెట్టిన సమయంలో సగమైనా రేవంత్ ప్రభుత్వం రైతుల కష్టంపై దృష్టి పెట్టి ఉంటే నేడు ఈ పరిస్థితి రాకపోవునేమో! కాలం కొంత కాలేదేమో.. కలిసి ఆలోచిస్తే ఈ కష్టాన్ని జయించేవాళ్లమే. కానీ,

**రేవంత్ ప్రభుత్వం గత ప్రభుత్వాన్ని ఎండగట్టడంపై పెట్టిన దృష్టి రైతుల పంటలు ఎండిపోవటంపై పెట్టలేదు. ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు!**



- వెలవెలబోతున్న చెరువులు.. అడుగంటుతున్న భూగర్భ జలాలు
- సర్కారు అనాలోచిత నిర్ణయాలతో ఆగమవుతున్న అన్నదాతలు
- గోదావరి ప్రాజెక్టులు నిండినా.. బేసిన్‌లో ఎండిపోతున్న పంటలు
- నీళ్లు లేక ఒకచోట.. నీళ్లున్నా కరెంటు లేక మరోచోట పడావు
- మేడిగడ్డను సాకుగా చూపి ఎత్తిపోతలను నిలిపేసిన రేవంత్ సర్కార్

### ఇప్పటి వరకు చుక్కనీరు రాలె

*మాది రామకిష్టాపూర్. ఏటా రెండు పంటలు సాగు చేసేటోన్ని. అదే ఆశతో ఈ సారి కూడా నాకున్న మూడెకరాల్లో వరి సాగుచేసిన. యాసంగిలో చివరి ఆయకట్టుకు ఇప్పటి వరకు చుక్క నీరు రాలేదు. సాగునీరందక భూమి నెర్రెలువాసింది. నీళ్లు రాకుంటే నష్టపోవటం తప్ప, వేరే దారి కనవడ్తలేదు.*

- దండె రవి, రైతు, రామకిష్టాపూర్, పెద్దపల్లి జిల్లా

హైదరాబాద్, ఫిబ్రవరి 23 (నమస్తే తెలంగాణ): రాష్ట్రవ్యాప్తంగా గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది నిర్దేశించిన స్థాయిలోనే వర్షపాతం నమోదైంది. కృష్ణా ప్రాజెక్టులకు ఆశించిన స్థాయిలో వరదలు రాలేదు. గోదావరి బేసిన్‌లోని ప్రాజెక్టులు మాత్రం పూర్తిస్థాయిలో నిండాయి. అయినా గోదావరి బేసిన్‌లోనూ ప్రాజెక్టుల కింద పంటలు ఎండిపోతున్న దుస్థితి నెలకొన్నది. అందుకు ప్రధాన కారణం కాంగ్రెస్ ప్రభుత్వం అవగాహన రాహిత్యం, అనాలోచిత నిర్ణయాలేనని › 2వ పేజీలో

• చీకట్లో సామాజిక తనిఖీ



*రాష్ట్రంలో అధికారికంగా విద్యుత్తు కోతలు లేవని స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి ఓ వైపు చెప్తున్నా మరోవైపు కరెంటు కోతలు కొనసాగుతూనే ఉన్నాయి. కరెంట్ కట్ చేస్తే నౌకరీ ఉండదని సీఎం హెచ్చరించిన కొన్ని గంటల్లోనే నిర్మల్ జిల్లాలో ఓ అధికారిక కార్యక్రమాన్ని చీకట్లో నిర్వహించుకోవాల్సి వచ్చింది. కుభీర్ మండల పరిషత్తు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ఈజీఎస్ సామాజిక తనిఖీ రాత్రి 8.15 గంటల వరకు కొనసాగింది. తరచూ కరెంటు పోవడంతో సెల్‌ఫోన్ల వెలుతురులో ప్రజావేదికను కొనసాగించారు.*




జర్నలిస్టు శంకర్‌పై దాడి..

### ఇద్దరి అరెస్ట్

శంకర్‌ను పరామర్శించిన బీఆర్‌ఎస్ నేతలు

తెలంగాణలో ఎమర్జెన్సీ మొదలైంది : కేటీఆర్

› 6

### 13 తర్వాత లోక్‌సభ షెడ్యూల్!

ఎన్నికల్లో ఏఐ వినియోగం

కేంద్ర ఎన్నికల వర్గాల వెల్లడి

› 5




## 27 నుంచి 2 గ్యారెంటీలు

*ప్రియాంక గాంధీ చేతుల మీదుగా..*



- మేడారాన్ని జాతీయ పండుగగా గుర్తించాలి
- రెండు నెలల్లోనే 25 వేల ఉద్యోగాలిచ్చాం
- త్వరలో రెండు లక్షల రుణ మాఫీ చేస్తాం
- కాళేశ్వరంపై జ్యుడీషియల్ విచారణ
- మహాజాతరలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ములుగు, ఫిబ్రవరి 23 (నమస్తే తెలంగాణ): ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఈ నెల 27న మరో రెండింటిని ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. గ్యారెంటీలను ప్రారంభించేందుకు ముఖ్య అతిథిగా ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీని ఆహ్వానిస్తామని చెప్పారు. మేడారం మహాజాతర సందర్భంగా గురువారం సీఎం ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం గ్రామంలోని సమ్మక్క-సారలమ్మ అమ్మవార్లను దర్శించుకొని › 9వ పేజీలో



### నీట్ లేకున్నా బీఎస్సీ నర్సింగ్!

మెరిట్ లేదా ఈఏపీ సెట్‌తో అడ్మిషన్లకు ప్రభుత్వం ఓకే

› 6



జీ మెయిల్‌కు పోటీగా

### ఎక్స్ మెయిల్

ధ్రువీకరించిన ఎలాన్ మస్క్

జీమెయిల్ ఆగదన్న గూగుల్

› 5